GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : మంగళవారం- ఫిబ్రవరి 13-2024 పేజీలు : 2

రాఫా నగరంపై ఇజ్రాయిల్ భీకర దాడి

- 67 మంది పాలస్తీనియన్ల మృతి

టీ మీడియా ఫిబ్రవరి 12, గాజా:

ఇజ్రాయిల్, హమాస్ మధ్య వార్ మళ్లీ విధ్వంసకరంగా మారింది. సోమవారం దక్షిణ గాజా నగరమైన రాఫాపై ఇజ్రాయిల్ దళాలు మెరుపు దాడి చేశాయి. ఆ వైమానిక అటాక్‌లో పాలస్తీనియన్లు మృతిచెందినట్లు తెలుస్తోంది. మెరుపు దాడి వల్ల రఫాలో సుమారు 67 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు హమాస్ ఆరోగ్యశాఖ తెలిపింది. రఫా నగరంలో దాదాపు 15 లక్షల మంది శరణార్థులుగా ఉన్నట్లు తెలుస్తోంది. రఫాలో ఉన్న ఇద్దరు బంధీలను రక్షించినట్లు ఇజ్రాయిల్ చెప్పింది. ఆ నగరం మధ్యలో ఉన్న ఓ బిల్డింగ్‌లో ఉన్న వృద్ధులను కాపాడారు. రఫాపై అటాక్ చేయాలన్న ప్లాన్‌ను అంతర్జాతీయ సమాజం వ్యతిరేకించినా ఇజ్రాయిల్ మాత్రం అనుకున్నట్లే చేసింది. గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన గాజాపై హమాస్ అటాక్ చేసిన తర్వాత ఇజ్రాయిల్ ప్రతిదాడులు మొదలుపెట్టింది. అక్టోబర్ 7 అటాక్‌లో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. 253 మందిని హైజాక్ చేశారు. ఇజ్రాయిల్ దాడుల్లో సుమారు 28వేల మంది పాలస్తీనియన్లు మృతిచెందినట్లు హమాస్ ఆరోగ్యశాఖ పేర్కొన్నది.

నేడు బీఆర్ఎస్ బహిరంగ సభ

టి మీడియా, ఫిబ్రవరి 12 నల్లగొండ :

కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని, దాన్ని వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 13న చలో నల్లగొండ సభ మంగళవారం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ ప్రకటించింది. . నాగార్జునసాగర్ ప్రాజెక్టుతో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లా ప్రజలు నష్టపోతారని, జంటనగరాలకు తాగునీటి ఇబ్బందులు వస్తాయని అన్నారు. ఈ సభ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమానికి సిద్ధమయింది. నీటిలో వాటా కోసం తో పాటు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలు, పార్టీ ఉనికీ నీ మరింత పెంచి ఈ సభ ద్వారా కార్యకర్తల్లో మనోధైర్యం నింపాలని ప్రణాళిక రూపొందించింది. సభ కోసం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున జన సమీకరణకు కృషి చేస్తున్నారు. మా నీళ్లు మాకేనని పోరు తెలంగాణ తెలంగాణ ఉద్యమంలో నిర్వహించిన పాటల హోరు ఈ సభ ద్వారా మరోసారి ప్రజలకు వినిపించడానికి వారిలో ప్రత్యేక తెలంగాణ స్ఫూర్తి అభివృద్ధి పేరుతో తీసుకరావడానికి బిఆర్ఎస్ కృషి చేస్తుంది. మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి తోపాటు టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే లందరూ ఏకతాటిపైకి వచ్చి సభను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు నాటి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తిరిగి నింపి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చూస్తున్నారు . నాయకులంతా సభ వేదిక ప్రజా సమీకరణ పై దృష్టిపెట్టారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఓడిపోయిన తర్వాత ఏర్పాటు చేయనున్న పెద్ద బహిరంగ సభ ఇది. దీని ద్వారా పక్కకు మరోసారి బిఆర్ఎస్ యొక్క ప్రజాబలాన్ని చూపెట్టాలని చూస్తుంది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి నల్గొండ జిల్లా రెండు స్థానాలను కైవసం చేసుకోవడానికి నీటి ఉద్యమాన్ని ఎంచుకుంది. కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతల మధ్య విమర్శలకు సభ వేదిక కానున్నది.

నీళ్లపై చర్చలో నిప్పులు

కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు

- తెలంగాణ సమాజానికి వాస్తవాలు చెప్పాలి
- అసెంబ్లీ వేదికగా గులాబీ బాస్ పై రేవంత్ ఫైర్

టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్:

తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రతిపక్ష పార్టీని నిలదీస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ఆ పార్టీని నాయకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. తనదైన సెటైర్లు, పంచులతో గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు.తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రతిపక్ష పార్టీని నిలదీస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ఆ పార్టీని నాయకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. తనదైన సెటైర్లు, పంచులతో గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి దుమ్మా కొట్టడంపై తీవ్రంగా తప్పుపట్టారు. కేసీఆర్ నుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ జరుగుతుండగా.. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చర్చలో పాల్గొనకుండా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని రేవంత్ ఆరోపించారు. "కృష్ణా జలాలపైనే దక్షిణ తెలంగాణ ఆధారపడి ఉందన్నారు. తెలంగాణ సమాజానికి వాస్తవాలు చెప్పాలి. ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించవద్దని, తెలంగాణకు 68 శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు%శా% ప్రధాన ప్రతిపక్ష నేత హుందాగా సభకు వచ్చి మద్దతు తెలిపి ఉండాల్సింది. తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ నీటి కోసం ఒకే మాటపై నిలబడతామని" సీఎం రేవంత్ అన్నారు.గత ఎన్నికల్లో కరీంనగర్ ప్రజలు కేసీఆర్ ను తరిమికొట్టడంతో అక్కడి నుంచి పారిపోయి పాలమూరు జిల్లాకు వలస వెళ్లారని, మహబూబ్ నగర్ ఎంపీగా గెలిపించారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి రేవంత్ అన్నారు. మరోవైపు కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా హరీశ్ రావు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అసెంబ్లీలో హరీశ్‌రావు పచ్చి అబద్ధాలు చెప్పారు. దయచేసి ఆయనకు ప్రతిపక్ష నేతగా బాధ్యతలు అప్పగించాలని అభ్యర్థించారు. పద్మారావు నిజమైన తెలంగాణవాది%శా% తెలంగాణ కోసం పోరాడే వ్యక్తి అని%శా% అలాంటి వ్యక్తిని ప్రతిపక్ష నేతగా నియమిస్తే తెలంగాణ సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించకపోవడం, రెండు తెలంగాణకు 68 టీఎంసీల నీరు రావాలి. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చిన తర్వాత మిగతా విషయాలు మాట్లాడుకోవచ్చని అన్నారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో అటు కాంగ్రెస్, అటు బీజేపీ నీళ్ల సమస్యలపై పోరాటాకు దిగాయి. నల్లగొండ వేదికగా బీఆర్ఎస్ పార్టీ కృష్ణా జలాలపైనే కాంగ్రెస్ ను ఇరుకునపెట్టేవిధంగా భారీ సభకు సిద్ధమవుతుండగా, మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఛలో మేడిగడ్డ అంటూ మరో సమస్యను ఎత్తుకుంది. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రధాన పార్టీలు నువ్వానేనా అన్నట్టుగా పోటీపోటా సభలు, సమావేశాలకు దిగడం గమనార్హం నీళ్లపై చర్చలో నిప్పులు కురిసాయి ప్రాజెక్టుల అప్పగింత విషయంలో అధికార, విపక్షాల మధ్య మాటలయుద్ధంతో అసెంబ్లీ దద్దరిల్లిపోయింది. అధికారపక్షం ప్రస్తావించిన ప్రతి అంశానికి.. బి ఆర్ ఎస్ నుంచి కౌంటర్ అదే స్థాయిలో వచ్చింది. ఓ దశలో వ్యక్తిగత విమర్శలతో చర్చ పక్కదారిపట్టింది. కృష్ణానదీ జలాల విషయంలో ముమ్మాటికీ తెలంగాణకు అన్యాయం చేసింది గత బి ఆర్ ఎస్ ప్రభుత్వమేని ఉత్తమ్ ఒకటికి రెండుసార్లు రెట్టించారు. కృష్ణా ప్రాజెక్టులను అప్పగించడానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకమని స్పష్టం చేశారు. దీనికి మాజీ మంత్రి హరీష్ కౌంటర్ ఇచ్చారు. ఏపీ, తెలంగాణకు 50:50 నిష్పత్తిలో నీరువ్వాలని కోరిందే తామని.. ప్రాజెక్టుల అప్పగింతకు తమ హయాంలో అంగీకరించలేదని వివరించారు. అటు, ఇంత కీలకమైన సమావేశాలకు మాజీ %జవీ%, విపక్ష నేత %ఖజ=% హాజరుకాకపోవడాన్నిసీఎం రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. ఉత్తమ్ ప్రజెంటేషన్‌తో మొదలుపెట్టి హరీష్ ప్రసంగం వరకూ మధ్యలో.. పలువురు మంత్రులుబి ఆర్ ఎస్ కి గట్టిగానే కౌంటర్లు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భట్టి విక్రమార్క, పొన్నం, శ్రీధర్‌బాబు అందరూ.. విపక్షం విమర్శల్ని తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. చర్చ మధ్యలో సీఎం జగన్ పేరు కూడా పదేపదే ప్రస్తావనకు వచ్చింది. కృష్ణా నదీ జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందన్నారు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడానికి తాము వ్యతిరేకమన్నారు. గతంలో కేసీఆర్, జగన్ చర్చల జరిపిన తరువాత తెలంగాణకు మరింత నష్టం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణా జలాలను 50శాతం అదనంగా ఏపీ తరలించుకుపోతోందన్నారు.

విశ్వాస పరీక్షలో నెగ్గిన నితీష్ కుమార్

టి మీడియా, ఫిబ్రవరి 12,పాట్నా:

బీహార్ రాజకీయాలు హీటెక్కుతున్నాయి.. అసెంబ్లీలో బలపరీక్షలో బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నెగ్గారు. విశ్వాసపరీక్షకు మద్దతుగా 129 ఓట్లు వచ్చాయి. ఓటింగ్ సందర్భంగా ఆర్జేడీ, కాంగ్రెస్‌తో సహా విపక్ష ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. విశ్వాసపరీక్షపై చర్చ సందర్భంగా అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చ జరిగింది. బిహార్‌లో అసెంబ్లీలో 243 సభ్యులున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మ్యాజిక్ ఫిగర్ 122. ఆర్జేడీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్టు తెలుస్తోంది. కాగా.. ఇటీవల బీహార్ లో మహాకూటమిలో విభేధాలు తలెత్తిన విషయం తెలిసిందే. అనంతరం, నితీష్ కుమార్ (కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలు) మహాకూటమి నుంచి వైదొలిగిన తర్వాత ఎన్డీఏ కూటమిలో చేరారు. ఆ తర్వాత సీఎంగా తొమ్మిదోసారి మళ్లీ ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, బలపరీక్షకు ముందు బీహార్ అసెంబ్లీ సోమవారం ఆర్జేడీ నాయకుడు అవధ్ బిహారీ చౌదరిని హౌస్ స్పీకర్ పదవి నుంచి తొలగించే ప్రతిపాదనను ఆమోదించింది. దీని తరువాత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సోమవారం అసెంబ్లీలో బిజెపి సహకారంతో ఏర్పాటు చేసిన తన కొత్త ప్రభుత్వానికి విశ్వాస ఓటు వేయడానికి ప్రతిపాదనను సమర్పించారు. ఆ తర్వాత ఫ్లోర్ టెస్ట్ నిర్వహించారు.

రేషన్ షాపుల వద్ద మోడీ బ్యానర్లు పెట్టాలన్న కేంద్రం ఆదేశాలు సరికాదు

- కేరళ సీఎం పినరయ్ విజయన్

టీ మీడియా ఫిబ్రవరి 12, తిరువనంతపురం :

రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద ప్రధాని నరేంద్ర మోడీ పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శించాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు సరికాదని, వాటిని అమలు చేయడం కష్టమని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ అన్నారు. సోమవారం కేరళ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షపార్టీ ఐయుఎంఎల్ (ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్)కి చెందిన ఎమ్మెల్యే పి. అబ్దుల్ హమీద్ కేరళలో రేషన్ షాపుల వద్ద బ్యానర్లు, పోస్టర్లు పెట్టాలని కేంద్రం ఆదేశాలను జారీ చేసిందా అనే ప్రశ్నను లేవనెత్తారు. హమీద్ ప్రశ్నపై కేరళ సిఎం విజయన్ మాట్లాడుతూ.. 'జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఎ) లోగోతో కూడిన సైన్‌బోర్డులు, ఫ్లెక్సీలు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫొటోలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్‌షాపుల్లో ప్రదర్శించాలన్న యూనియన్ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పాటించదు. రాష్ట్రంలో రేషన్ వ్యవస్థ చాలాకాలంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం కొత్త పబ్లిసిటీ పద్ధతిని నిర్దేశిస్తోంది. వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టమవుతుంది. ఇదంతా ఎన్నికల ప్రచారం కోసమే. ఇది సరికాదు. దీన్ని రాష్ట్రంలో అమలు చేయడం కష్టం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తుంది. అలాగే భారత ఎన్నికల కమిషన్‌కు తెలియజేయవచ్చో లేదో కూడా రాష్ట్ర పరిశీలిస్తుంది' అని విజయన్ అన్నారు. ఇక ఈ ప్రశ్నపై కేరళ పౌరసరఫరాల శాఖా మంత్రి జిఆర్ అనీల్ సమాధానమిస్తూ.. పద్నాలుగు వేలకు పైగా ప్రధాని నరేంద్రమోడీ బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) రాష్ట్ర ఆహార శాఖకు అప్పగించిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 550 రేషన్ షాపుల్లో పిఎం సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించిందని, వాటిని కూడా తనిఖీ చేయాలని ఎఫ్‌సిఐ అధికారులను ఆదేశించామని అనీల్ తెలిపారు. ఆహార పదార్థాలను పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వ చిహ్నాలు ఉన్న క్యారీ బ్యాగ్‌లను ఉపయోగించాలని కూడా కేంద్రం ఆదేశాలు ఉన్నాయని, ఎన్నికల ప్రచారానికి ఎన్ఎఫ్ఎస్ఏ కింద రేషన్ పంపిణీ వ్యవస్థను ఉపయోగించడం సరికాదని అనిల్ అన్నారు.

అసెంబ్లీకి రాని కెసిఆర్ నల్గొండకు ఎలా వెళ్తారు

- డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

టి మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్ :

అసెంబ్లీకి రాని వ్యక్తి మంగళవారం నల్గొండలో వెళ్తావా అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపాలని కోరితే ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని విమర్శించారు . అసెంబ్లీకి రాని వ్యక్తి రేపు బహిరంగ సభకు వెళ్తారా అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ ఈఎన్‌సీ మురళీధరరావు బిఆర్ఎస్ కు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. పదవీ విరమణ చేసినా పదేళ్లపాటు బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని కొనసాగించారని విమర్శించారు. కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో చాలా మంది బీఆర్ఎస్ ఏజెంట్లు ఉన్నారని%శా% వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈఎన్సీ మురళీధరరావు చేత బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మాట్లాడించిందని ఆయన ఆరోపించారు. రిటైర్ అయినప్పటికీ ఆయనను పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్?లో రేయింబవళ్లు పనులు జరుగుతుంటే గత ప్రభుత్వం ప్రశ్నించలేదని అడిగారు. శ్రీశైలంలో ఫ్లడ్?లైట్లు పెట్టి మరీ పనులు చేసిందని తెలిపారు. గోదావరి జలాలు, శ్రీశైలంలో మన భూభాగాలున్నాయని వాటి కోసం ఒప్పందాలు చేసుకున్నాం అనడం అర్థరహితం అన్నారు. తెలంగాణ నీళ్ల కోసమే పుట్టిందని, వాటి కోసమే పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. కనీసం ఇప్పుడైనా ఆ నీటిని సమర్థవంతంగా వాడుకోవడానికి ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగుతుంటే గతంలో జరిగినవి మళ్లీ గుర్తు చేసుకుని రాష్ట్రానికి అన్యాయం చేయకూడదని కోరారు.

కరెంట్ కంచేకు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి

- సిపం రేవంత్ సంతాపం

టి మీడియా, ఫిబ్రవరి 12,భూపాలపల్లి :

తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కరెంట్ షాక్ తో ఆదివారం సాయంత్రం ఓ కానిస్టేబుల్ మృతి చెందాడు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు.వన్యప్రాణాల కోసం ఏర్పాటుచేసిన కరెంటు వైర్లు తగిలి విధి నిర్వహ ణలో ఉండగానే ప్రాణాలు కోల్పోయాడు. కాటారం మండల పరిధిలోని నస్తూర్ పల్లిలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్ పల్లి గ్రామ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నారనే సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్ కు అందింది. దీంతో కానిస్టేబుల్ ప్రవీణ్ అడవిలో మరికొందరు సిబ్బందితో కలిసి కూబింగ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో వన్యప్రాణులు వేట కోసం ఏర్పాటు చేసిన కరెంటు వైర్లు తగిలి ప్రవీణ్ స్పాట్ లోనే ప్రాణాలు వదిలారు.ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని కరెంట్ షాక్ ట్రాప్ ను పెట్టిన నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. భూపాలపల్లి జిల్లాలో గ్రేహౌండ్స్ కమాండో శ్రీ ఎ. ప్రవీణ్ మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. కూంబింగ్ నిర్వహిస్తుండగా కరెంట్ షాక్ తో ప్రవీణ్ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

టీ మీడియా, ఫిబ్రవరి 12, న్యూఢిల్లీ :

స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి టిడిపి అధినేత చంద్రబాబు బెయిల్ ను రద్దు చేయాలంటూ ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం చేపట్టిన విచారణ మరోసారి వాయిదా పడింది. జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం ఈనెల 26కు విచారణను వాయిదా వేసింది. సీనియర్ న్యాయవాది హరీశ్‌సాల్వే అందుబాటులో లేకపోవడంతో వాయిదా వేయాలని చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోరారు. మూడు వారాల తర్వాత విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సిఐడి తరఫు న్యాయవాది రంజిత్‌కుమార్ స్పందిస్తూ.. కౌంటర్ దాఖలుకు గతంలో సమయం తీసుకుని ఇప్పుడు మళ్లీ వాయిదా కోరుతున్నారని కోర్టుకు తెలిపారు. చంద్రబాబు తరఫున కౌంటర్ దాఖలు చేశారని చెప్పారు. విచారణకు తేదీని నిర్ణయించాలని కోరారు. మొదట రెండు వారాల తర్వాత లిస్ట్ చేయాలని ఆదేశించిన ధర్మాసనం.. రంజిత్‌కుమార్ విజ్ఞప్తితో ఈనెల 26కి వాయిదా వేసింది.

నామినేషన్లు దాఖలు చేసిన వైసిపి అభ్యర్థులు

టి మీడియా, ఫిబ్రవరి 12,అమరావతి :

వైసీపీ తరపున రాజ్యసభ అభ్యర్థులుగా ముగ్గురు నామినేషన్ దాఖలు చేశారు. వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి, గొల్ల బాబురావులు అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ, రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు ఈ ముగ్గురు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిశారు. వీరికి సీఎం బీఫాం అందజేశారు.ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా జగన్ పార్లమెంట్ మెట్లు ఎక్కించే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారికీ అవకాశం కలిపిస్తున్నారని తెలిపారు. తమకు ఇచ్చిన ఈ అవకాశంతో ముగ్గురం కూడా విజయం సాధిస్తామని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మళ్ళీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు అందరు కోరుకుంటున్నారని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.గొల్ల బాబురావు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అశీసులతో తాము నామినేషన్ వేసామన్నారు. సమ సమాజం కోసం ఎంత వరకు వెళ్లాలన్నది జగన్ కి మాత్రం సాధ్యమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి పెద్ద పీట వేశారని చెప్పారు. తనలాంటి సామాన్య వ్యక్తులను రాజ్యసభకి పంపిస్తున్న ఘనత జగన్ కి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 175 సీట్లని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబుకి, సీఎం జగన్ కి చాలా తేడా ఉంటుంది.. గతంలో చంద్రబాబు ఎస్సీలకు చాలా మందికి అవకాశం ఇవ్వలేదన్నారు. చంద్రబాబు సొంత వర్గం అయిన కనకమేడలని రాజ్యసభకి పంపించారని.. కానీ జగన్ మాత్రం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.మేడా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం జగన్ కి ధన్యవాదాలు తెలిపారు. తాము కష్టపడి ప్రజల కోసం పనిచేస్తాం.. అలాగే రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు.

ఘోర ప్రమాదం.. ఐదుగురు సజీవదహనం

టి మీడియా, ఫిబ్రవరి 12,

ఉత్తరప్రదేశ్: మథురలో ఘోర ప్రమాదం జరిగింది. యమునా ఎక్స్ ప్రెస్ వేపై బస్సు– కారు ఢీకొని ఐదుగురు చనిపోయారు. మహావన్ దగ్గర యమునా ఎక్స్ ప్రెస్ హైవేపై డివైడర్ ను బస్సు ఢీకొట్టింది. వెంటనే బస్సును కారు ఢీకొట్టడంతో రెండు వాహనాల్లో మంటలు చెలరేగాయి. కారులోని ఐదుగురు సజీవదహనం అయినట్లు తెలిపారు అధికారులు. కాగా.. బస్సులోని వారందరూ మంటలు వ్యాపించకముందే తప్పించుకున్నారు. ఘటనాస్థలిలో సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది వాహనాల నుంచి చెలరేగిన మంటలు ఆర్పారు. బస్సు టైరు పేలిపోవడంతో.. అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు మథుర ఎస్పీ శైలేష్ పాండే. చనిపోయిన వారిలో ఒకరిని గుర్తించామని.. మిగతా వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.

చావులోనూ వీడని స్నేహం

టి మీడియా, ఫిబ్రవరి 12,ఆసిఫాబాద్ :

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్రంలో బావిలో ఇద్దరు స్నేహితులు పడి మృత్యు వాత పడ్డారు.తుమిడే హరీశ్(22), కంబాల మహేష్(22) ఇద్దరు స్నేహితులు. ఆదివారం సాయంత్రం ఒక పెండ్లికి వెళ్లిన వారిద్దరూ చేను వద్దకు వెళ్లారు.బైక్ కొద్ది దూరంలో పార్క్ చేసి బావి వద్దకు వెళ్లారు. అక్కడ చీకటిగా ఉండటం తో ప్రమాదవ శాత్తూ జారి పడ్డారా%్రా%? లేక ఈతకు వెళ్లి చనిపోయారా..? అనేది తెలియాల్సి ఉంది. బావి సమీపంలో మద్యం బాటిళ్లు ఉన్నాయి. సోమవారం ఉదయం బావిలో రెండు శవాలు తేలడంతో ఈ ఘటన వెలుగు చూసింది.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హుక్కా పార్లర్లపై నిషేధంపై బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

టి మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్:

నాలుగోరోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. దివంగత మాజీ ఎమ్మెల్యేలు మశ్చేందర్రావు, పి నర్సారెడ్డి, బిరుదు రాజమల్లుకు సభ సంతాపం తెలిపింది. అనంతరం హుక్కా పార్లర్లపై నిషేధానికి సంబంధించి సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ అమెండ్‌మెంట్ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు సభలో ప్రవేశపెట్టారు. ఎలాంటి చర్చలేకుండానే బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.కాగా, కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకీ అప్పగించట్లేదని ప్రభుత్వం సభతో తీర్మానం ప్రవేశపెట్టనుంది. ఈ నేపథంలో కృష్ణానది ప్రాజెక్టులపై వాస్తవాలు.. గత ప్రభుత్వ తప్పిదాల పేరుతో నోట్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఇదే విషయమై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. దీంతో అధికారులు రెండు స్క్రీన్లను ఏర్పాటు చేశారు. అయితే తమకు కూడా పీపీటీ అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.

పశువుల కాపరి మృతి

టి మీడియా, ఫిబ్రవరి 12,ముత్తారం :

పశువుల కోసం చెరువులోకి వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పశువుల కాపరి లింగయ్య పశువులో కోసం చెరువులో దిగాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటస్థలా నికి చేరుకొని మృత దేహాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.లింగయ్య మృతితో పారుపేల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి...

వెల్గటూర్ నూతన ఎస్ఐగా రాపల్లి ఉమసాగర్

టీ మీడియా, ఫిబ్రవరి 12, వెల్గటూర్ :

వెల్గటూర్ నూతన ఎస్ ఐ గా ఉమశంకర్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతుగా కర్తవ్యం నిర్వహిస్తానని అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తే ఎంతటి వారైనా సాహించేది లెదని అన్నారు. ప్రతి వాహనదారులు వాహన దారుడు విదిగా సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఆల్కహాల్ సేవించి వాహనం నడుపరాదని పేర్కొన్నారు. డ్రగ్స్ ఎవరి వద్దనైనా ఉన్నట్లు కానీ వాడినట్లు కాని తన దృష్టికి వస్తే ఎంతటి వారైనా సాహించేది లేదని కఠినంగా శిక్షించ బడతారని చట్టం దృష్టిలో అందరు సమానులే అని అన్నారు. ఇటీవల దొంగతనలు ఎక్కువ అయ్యావని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్త వ్యక్తుల పట్లా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నూతన ఎస్ ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

.

అన్యాయం చేసింది కెసిఆరే

- బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

టి మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్ :

మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకు అన్యాయం చేశారని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీలో సాగు నీటి ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించవద్దని డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ ట్రాప్‌లో కాంగ్రెస్ పడొద్దని సూచించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించవద్దని ప్రభుత్వం ఎందుకు తీర్మానం చేసిందో ముఖ్యమంత్రి సభకు తెలిజేయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా బేసిన్‌లోని 15 ఔట్ లెట్ల నుండి ఏపీ నీటిని తరలించుకుపోతుంటే.. ఆపగలిగే శక్తి మనకు లేనప్పుడు కేఆర్ఎంబీ ఎంటర్ కావాల్సిన అవసరం ఉందని తెలిపారు

ఉద్యోగాలకు వయోపరిమితి మరో రెండేండ్లు పెంపు

టీ మీడియా ఫిబ్రవరి 12, హైదరాబాద్:

అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఇప్పటివరకు చర్యలు ప్రారంభించలేదు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగాల భర్తీకి సంబంధించి జాబ్ క్యాలెండర్‌ను న్యూస్‌పేపర్లలో ప్రముఖంగా ప్రచురించింది. ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీఇచ్చింది. ఒకటో తారీఖు గడిచి 11 రోజులవుతున్నా ఇప్పటికీ ఆ ఊసే త్తలేదు. ఇక నోటిఫికేషన్లు, మెగా డీఎస్సీ మాటే ఎత్తడంలేదు. నోటిఫికేషన్లు ఆలస్యమవుతుందనో ఏమో.. ఉద్యోగాలకు వయోపరిమితిని మరో రెండేండ్లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతమున్న గరిష్ఠ వయోపరిమితిని 44 ఏండ్ల నుంచి 46 ఏండ్లకు పెంచింది. అయితే యూనిఫామ్ సర్వీసుకులకు దీనిని నుంచి మినహాయింపునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో విడుదల చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో ఉద్యోగాల భర్తీ కూడా ఒకటి. తాజాగా ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ప్రస్తావించక పోవడం గమనార్హం.

డిప్యూటీ సీఎంల నియామకం రాజ్యాంగ వ్యతిరేకం కాదు

- సుప్రీంకోర్టు

టీ మీడియా ఫిబ్రవరి 12, న్యూఢిల్లీ:

ఉప ముఖ్యమంత్రుల నియామకంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. డిప్యూటీ సీఎంల నియామకం రాజ్యాంగ వ్యతిరేకం కాదు అని కోర్టు తెలిపింది. ఇప్పటికి పలు రాష్ట్రాలు డిప్యూటీ సీఎంలను నియమిస్తున్న విషయం తెలిసిందే. పార్టీల్లో ఉన్న సీనియన్ నేతలకు ప్రాధాన్యత ఇస్తూ, కొన్ని సందర్భాల్లో కూటమి ప్రభుత్వాల ఏర్పాటు కోసం డిప్యూటీ సీఎం పదవులను ఏర్పాటు చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఇవాళ ఈ తీర్పును ఇచ్చింది. రాజ్యాంగ విలువ ప్రకారం డిప్యూటీ సీఎంల నియామకం జరుగుతుందని ధర్మాసనం తెలిపింది. ముఖ్యమంత్రి పరిధిలో ఉండే మంత్రిమండలిలో డిప్యూటీ సీఎంలు భాగమని కోర్టు పేర్కొన్నది. డిప్యూటీ సీఎంల నియామకాన్ని తప్పుపడుతూ దాఖలైన పిల్‌ను సోమవారం సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. డిప్యూటీ పోస్టుల గురించి రాజ్యాంగంలో ఎక్కడా లేదని పిటీషనర్లు వాదించారు. అయితే డిప్యూటీ సీఎంల నియామకం రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదు అని సుప్రీంకోర్టు తెలిపింది.

ఆలయ నిర్మాణాలకు సహకరించాలి

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

టీ మీడియా ఫిబ్రవరి 12, సిరిసిల్ల :

దేవాలయాల నిర్మాణాలకు హిందూ బంధువులందరూ సహకరించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పిలుపునిచ్చారు. సోమవారం సిరిసిల్లలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాహిత యాత్ర సోమవారం ప్రారంభానికి ముందే ఉదయం పూట సిరిసిల్లలోని మార్కండేయ దేవస్థానానికి వచ్చి జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%్రా% ప్రజలు ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు బ్రతకాలని, ప్రశాంత జీవితం గడపాలని, కష్టాలు తొలగిపోయి సంస్కారవంతమైన జీవితం గడిపేవిధంగా స్వామి ఆశీర్వాదం అందజేయాలని మార్కండేయ స్వామిని వేడుకున్నట్టు బండి సంజయ్ తెలిపారు.. 500 సంవత్సరాల నుంచి ఎదురుచూసిన అయోధ్య బాల రాముడి ఆలయ నిర్మాణంలో దేశవ్యాప్తంగా హిందువు లందరూ భాగస్వాములయ్యారని, అలాగే సిరిసిల్ల మార్కండేయ దేవస్థానం నిర్మాణంలో కూడా అందరూ కలిసి మెలిసి సమైక్యంగా భాగస్వాములు కావాలని కోరారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ప్రతిసారి బ్రాహ్మణంగా జరుగుతాయని, ఈసారి కొత్తగా ఆలయ నిర్మాణం చేపట్టినప్పటికీ ఆ స్థాయిలోనే ఉత్సవాలు జరుపుతున్నారన్నారు. దేవస్థానాల నిర్మాణంలో హిందువులందరూ సహకరించి భాగస్వాములు కావాలన్నారు.

500 సంవత్సరాల నుంచి ఎదురుచూసిన అయోధ్య బాల రాముడి ఆలయ నిర్మాణంలో దేశవ్యాప్తంగా హిందువులందరూ భాగస్వాములయ్యారని, అలాగే సిరిసిల్ల మార్కండేయ దేవస్థానం నిర్మాణంలో కూడా అందరూ కలిసి మెలిసి సమైక్యంగా భాగస్వాములు కావాలని కోరారు. సిరిసిల్లలో మార్కండేయ దేవస్థానం శక్తివంతమైన దేవాలయంగా రూపుదిద్దుకోబోతుందని, చుట్టుపక్కల ప్రాంతాల వారందరికీ కూడా మార్కండేయ స్వామి శక్తి వ్యాప్తం కానున్నదన్నారు.

కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పబోమని తీర్మానం చేయడం సంతోషం

- మాజీ మంత్రి హరీశ్‌రావు

టీ మీడియా ఫిబ్రవరి 12, హైదరాబాద్ :

అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ అవాస్తవాలని ఆధారాలతో సహా తిప్పి కొట్టారు మాజీ మంత్రి హరీశ్ రావు. నల్లగొండ సభకు స్పందనగా మీరు ప్రాజెక్టులు అప్పజెప్పబోమని తీర్మానం చేయడం సంతోషమని.. తాము స్వాగతిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీలో ప్రాజెక్టులపై మాట్లాడిన హరీశ్ రావు.. కృష్ణా ప్రాజెక్టుల అంశంపై కాంగ్రెస్ పార్టీ చెప్పిన విషయాలు వాస్తవాలు కాదని.. అవి అవాస్తవాలన్నారు. అవాస్తవాల పుస్తకం అని బుక్ పేరు రాయల్సింది అని అన్నారు. ప్రాజెక్టులు అప్పగించే విషయం నాటి ప్రభుత్వం ఒప్పుకున్నది అని అబద్ధాలు చెప్పింది. అవాస్తవాలు చెప్పింది అని మండిపడ్డారు. అవాస్తవాలను ఏంటనేవి సభలో తెలిపారు హరీశ్ రావు. అపెక్స్ కమిటీ మీటింగ్‌లో కేఆర్ఎంబీ కనిపించలేదు. ఎందుకంటే మ్యాటర్ సబ్ జుడిస్ అని ఉంది. రెండోది.. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ నోటిఫికేషన్ సవాలు చేయలేదన్నారు. దీనికి సాక్ష్యం రాహుల్ బొజ్జా రాసిన ఆధారం చుడోచ్చు. 15.07.2021 గెజిట్‌లో మాడిఫికేషన్ చేయాలని రాశారు. ఇక మూడవ అవాస్తవం.. 16వ కేఆర్ఎంబీ సమావేశంలో చెప్పింది ఏమిటి. ఆపరేషన్ ప్రోటోకాల్ కాకుండా ఒప్పుకోము అని స్పష్టం చేశారు. నాలుగవ అవాస్తవం%్రా%రెండో అపెక్స్ కౌన్సిల్‌లో నీటి వాటా వ్యతిరేకించడం జరిగింది. ఈ విషయం పై 27 లెటర్స్ రాయడం జరిగిందని తెలిపారు.

రూ.50 లక్షల వ్యయం... నాలుగు రోజుల ముచ్చటే...!

- వృధా అయిన ప్రజాధనం

టీ మీడియా, ఫిబ్రవరి 12, గోదావరిఖని:

ఫైవి ఇంక్లైన్ చౌరస్తాలో నిర్మించిన బొగ్గు గని కార్మికుల స్టాచుల కోసం నగరపాలక సంస్థ రూ.50 లక్షలు వెచ్చించింది. సంబంధిత కాంట్రాక్టు తప్పిదంతో అస్తవ్యస్తంగా మారింది. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు నిత్యం ఇదే దారి గుండా వెళ్లాల్సిందే. మొదట్లో కనువిందుగా ఉన్న బొగ్గు గని కార్మికులు నెత్తిన తట్టా, సెమ్మచ్ పట్టుకొని ఉన్న ఈ స్టాచ్ అందంగా కనబడేది. రాత్రి సమయంలో వాటర్ ఫౌండేషన్ చూడముచ్చటగా ఉండేది.అవి కాస్త నాలుగు రోజుల ముచ్చట వరకే అన్నట్టుగా మారింది. లక్షల కొద్ది వెచ్చించి సదరు కాంట్రాక్టు యజమానికి అందజేస్తే కొన్ని రోజుల వరకే ఆహ్లాదంగా మిగిలింది. స్టాచు బొమ్మలతో పాటు ప్రధాన చౌరస్తా కావడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి. పరిసర ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ అక్కడ ప్రమాదాలు, దొంగతనాలు, ఇతరత్రా కార్యక్రమాలు ఏదేచ్ఛగా జరుగుతున్నాయి. అలాగే నాణ్యత లోపంతో స్టాచు బొమ్మలు రెండు చేతులు విరిగి పోవడం కూడా జరిగింది. అది కాస్త ఇటీవల మద్యం మత్తులో ఆకతాయిల పని అని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. నిర్మించిన మొదలు నిత్యం వాటర్ ఫౌండేషన్ మరమ్మతులకు గురి కావడంతో చేయించడం, మళ్లీ మరమ్మత్తులకు సిద్ధంగా ఉండే విధంగా తయారయింది. వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బంది చొరవ తీసుకొని సింగరేణి బొగ్గు గని లో కార్మికుల కష్టాన్ని బొమ్మల రూపకంలో చూపించిన విధంగా నిత్యం ఆకర్షణీయంగా కనబడే విధంగా మరమ్మతులు చేయాలని స్థానిక సింగరేణి కార్మికులు ప్రజలు కోరుకుంటున్నారు.

భారత్ స్థాయి మరింత పెరిగింది

- నావికాదళ అధికారుల విడుదల
- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

టి మీడియా, ఫిబ్రవరి 12,ఢిల్లీ:

భారత ప్రభుత్వం జోక్యంతో జైలు శిక్ష అనుభవిస్తున్న వారికి విముక్తి కల్పిస్తూ ఖతార్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఏడుగురు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. ఖతార్ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం స్వాగతిస్తూ.. మంచి పరిణామమని పేర్కొంది.అయితే, ఖతార్ నుంచి ఎనిమిది మంది భారతీయ నావికాదళ అధికారుల విడుదలపై కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందించారు. సోమవారం అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. "45 రోజుల క్రితం, వారి మరణశిక్షను యావజ్జీవ ఖైదుగా తగ్గించారు.. ఇప్పుడు, మన నేవీ అనుభవజ్ఞులను స్వదేశానికి తీసుకురావడం ద్వారా, అది రుజువు చేయబడింది. మోడీ ప్రభుత్వంలో ప్రతి ప్రాణం ముఖ్యం. అందుకే ఆపరేషన్ గంగాలో దాదాపు 27000 మంది భారతీయ విద్యార్థులను ఉక్రెయిన్ నుండి తరలించారు. నేపాల్ లేదా ఆఫ్ఘనిస్తాన్ .. ఇలా ఏదైనా యుద్ధంలో లేదా విపత్తు సంభవించిన ఏ దేశం నుంచి అయినా భారత ప్రభుత్వం వారిని సురక్షితంగా తీసుకువస్తోంది. గత 10 సంవత్సరాలలో ఏమి జరిగిందో అంతా గమనిస్తున్నారు.. ప్రపంచంలో భారతదేశం స్థాయి మరింత పెరిగింది%్రా%" అంటూ పేర్కొన్నారు.

డిప్యూటీ సీఎం పదవి రద్దు పిటిషన్

- చట్ట విరుద్ధంకా దు : సుప్రీంకోర్టు

టి మీడియా, ఫిబ్రవరి 12,ఢిల్లీ :

డిప్యూటీ సీఎం పదవిని రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పదవి రాజ్యాంగంలో లేనప్పటికీ.. ఎలాంటి నిబంధనను ఉల్లంఘించలేదని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ విధంగా డిప్యూటీ సీఎం పదవిని రద్దు చేయాలంటూ దాఖలైన పిల్‌ను కోర్టు తోసిపుచ్చింది. రాజ్యాంగంలో డిప్యూటీ సీఎం పదవి ప్రస్తావన లేకపోయినా.. న్యాయస్థానం, అయితే ఈ పదవిలో అధికార పార్టీ లేదా ఏ కూటమి పార్టీ నాయకుడిని నియమించడం చట్ట విరుద్ధం కాదని తెలిపింది. ఇక, డిప్యూటీ సీఎం అంటే ఎమ్మెల్యే, మంత్రి అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. అధికార పార్టీ నాయకుడైనా.. కూటమి పార్టీకైనా గౌరవం దక్కేలా ఆయన్ను డిప్యూటీ సీఎం అంటారు అని సుప్రీం కోర్టు తెలిపింది. చాలా రాష్ట్రాల్లో ఉప ముఖ్యమంత్రులను నియమించే సంప్రదాయం కొనసాగుతోంది.. దీన్ని బట్టి పార్టీలు తమ సీనియర్ నేతలకు కాస్త గౌరవం ఇస్తున్నాయి.. డిప్యూటీ సీఎం పదవి కూడా ఇతర మంత్రుల మాదిరిగానే కేబినెట్ సమావేశాల్లో పాల్గొంటారని, వారి అధినేత సీఎం అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

తెలంగాణ ఏర్పడిన తర్వాతే ఎక్కువ అన్యాయం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టి మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్:

తెలంగాణలో కె ఆర్ ఎం బి కేంద్రంగా జలరాజకీయం రాజుకుంటోంది. కృష్ణా నదీ జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందని అసెంబ్లీలో చెప్పారు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడానికి తాము వ్యతిరేకమన్నారు. గతంలో కేసీఆర్, జగన్ చర్చల జరిపిన తరువాత తెలంగాణకు మరింత నష్టం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణా జలాలను 50 శాతం అదనంగా ఏపీ తరలించుకుపోతోందన్నారు.రాయలసీమ ఎత్తిపోతల టెండరింగ్ ప్రక్రియ కోసమే.. 2020లో అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని అప్పటి సీఎం కేసీఆర్ అడ్డుకోలేదన్నారు మంత్రి ఉత్తమ్‌రెడ్డి. బచావత్ అవార్డ్ ప్రకారం 811 టీఎంసీల్లో తెలంగాణ వాటా 60 శాతం ఉండాలని.. కానీ బి ఆర్ ఎస్ కేవలం 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకుందన్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు శాశ్వతంగా విఘాతం కలిగేలా గత ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందన్నారు మంత్రి ఉత్తమ్. నీటి వాటాల విషయంలో తెలంగాణ హక్కుల్ని నాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాలరాసిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు 299 టీఎంసీలకు ఒప్పందాలు చేసుకున్న బీఆర్ఎస్.. ఇప్పుడు 50 పర్సెంట్ షేరింగ్ అని మాట్లాడ్డం విడ్డూరమన్నారు.గత ప్రభుత్వ విధానాల వల్ల నీటి వాటాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు ఉత్తమ్. పాలమూరు రంగారెడ్డి స్కీమ్‌కు 27 వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరం కూడా అదనంగా నీరు అందించలేదన్నారు. అధికారంలో అలసత్వం వహించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సభలు పెట్టి ఏం ప్రయోజనమని విమర్శించారాయన.

కాంగ్రెస్‌కి మరో షాక్..మాజీ సిఎం రాజీనామా

టి మీడియా, ఫిబ్రవరి 12,ముంబై :

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్‌కి మరో షాక్ తగిలింది. మహారాష్ట్ర మాజీ సిఎం అశోక్ చవాన్ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేసినట్లు.. తన రాజీనామా లేఖను ఆ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ చీఫ్ నానా పటోల్‌కు పంపించారు. అలాగే అశోక్ చవాన్ భోకర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన స్పీకర్ రాహుల్ నార్వేకర్‌ను కలిసి తన రాజీనామాను అందజేశారు. కొద్దిరోజుల్లో బిజెపిలో చేరేందుకే అశోక్ కాంగ్రెస్‌కి రాజీనామా చేసినట్లు సమాచారం. ఆయనకు బిజెపి రాజ్యసభ సీటు ఆఫర్ చేసిందని విశ్వసనీయ వర్గాల సమాచారం., మహారాష్ట్రలోని సీనియర్ నేతలంతా కాంగ్రెస్‌ని వీడుతున్నారు. గతనెల్లో కాంగ్రెస్ సీనియర్ నేత మిలింద్ దేవరా కాంగ్రెస్‌ని వీడి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. మళ్లీ కొద్దిరోజుల్లోనే మరో సీనియర్ నేత అశోక్ కాంగ్రెస్‌ను వీడడం గమనార్హం. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శంకర్‌రావు చవాన్ కుమారుడే అశోక్ చవాన్. ఈయనకు నాందేడ్ ప్రాంతంలో గణనీయమైన ప్రభావం ఉంది. ఈ మార్పు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని దెబ్బతీయవచ్చు మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగానూ పనిచేశారు. ఆయన రెండుసార్లు నాందేడ్ నుంచి ఎంపీగా గెలిచారు. 2008లో జరిగిన ముంబై ఉగ్రదాడుల తర్వాత విలాస్‌రావ్ దేశ్‌ముఖ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం అశోక్ చవాన్ ముఖ్యమంత్రి పదవికి ఎంపికయ్యారు. అయితే ఆదర్శ్ హౌసింగ్ సొసైటీ కుంభకోణానికి సంబంధించి అవినీతి ఆరోపణలు రావడంతో అశోక్ తన సిఎం పదవికి రాజీనామా చేశారు. చవాన్ కాంగ్రెస్‌కి రాజీనామా చేయడంతో ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ స్పందించారు. బిజెపి వాషింగ్ మెషిన్ జాబ్ తీసుకుంది. తమ వైపుకు మారే ప్రతిపక్షనాయకులపై నేర పరిశోధనలను బిజెపి నిలిపివేస్తుందని జైరాం రమేష్ ఆరోపించారు.

భారీగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ల బదిలీ

టి మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్ :

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా ఎక్సైజ్ శాఖలో భారీగా బదిలీలు చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లను బదిలీ చేసింది. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

ఏపీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల..

టి మీడియా, ఫిబ్రవరి 12,అమరావతి :

ఏపీలో టీచర్ పోస్టుల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం నేడు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 6,100 టీచర్ పోస్టుల భర్తీ కోసం నేడు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎస్జీటీలు 2,280, స్కూల్ అసిస్టెంట్లు 2,299, టీజీటీలు 1,264, పీజీటీలు 215, ప్రిన్సిపల్స్ 42 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఫిబ్రవరి 21 వరకు ఫీజు చెల్లింపు గడువు.. టి మీడియా, ఫిబ్రవరి 12,ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తుల స్వీకరణ.. మార్చి 5 నుంచి హాల్ టికెట్ల డౌన్ లోడింగ్ కు అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు. మార్చి 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి 12 వరకు ఒక సెషన్.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండ సెషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.2018 సిలబస్ ప్రకారమే డీఎస్సీ పరీక్షల నిర్వహణ ఉంటుందని.. జనరల్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 44 సంవత్సరాలు, రిజర్వ్ డ్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి మరో ఐదేళ్లు పెంచినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు https://apdsc.apcfss.in వెబ్ సైట్‌ను సందర్శించాలన్నారు.

ఖాళీలు వస్తే ప్రతీ ఏటా నోటిఫికేషన్స్: మంత్రి బొత్స

టీ మీడియా, ఫిబ్రవరి 12, అమరావతి:

ఏపీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. 6,100 పోస్టులతో కూడిన నోటిఫికేషన్‌ను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా